# అధ్యాయము 37

# గుడారము యొక్క నిర్మాణము

## (భాగము 2)

36వ అధ్యాయములో ఆరంభమైన గుడారము యొక్క నిర్మాణ సంగతులను 37వ అధ్యాయము కొనసాగించును. ఇది బెసలేలు ప్రత్యక్ష గుడారము యొక్క ఉపకరణములను ఎలా తయారుచేసెనో - గుడారము లోపల ఉంచబడిన పవిత్ర వస్తువులులను గూర్చి వివరించును. ఈ అధ్యాయము అతి పరిశుద్ధ స్థలమును ఆక్రమించు వస్తువుల తయారీను మొదటిగా సూచించును: నిబంధన మందసము (37:1-5) మరియు మందసము పైభాగమున ఉంచబడిన కరుణాపీఠము (37:6-9). ఇది అప్పుడు పరిశుద్ధ స్థలములో మూడు వస్తువులు ఎలా తయారు చేయబడెనో, వాటిపాత్రలతో కలిపి చెప్పును: సన్నిధిరొట్టెల బల్ల (37:10-16), దీపవృక్షము (37:17-24), మరియు ధూప వేదిక (37:25-28). ఈ అధ్యాయము బెసలేలు అభిషేక తైలమును మరియు పరిమళ ధూపద్రవ్యమును కూడా చేసెనని చెప్పుచు ముగించెను (37:29).

గుడారము యొక్క నిర్మాణ సందర్భము క్రమముగా దానిని తయారుచేయు సూచనల నుండి వైవిధ్యమగును. యెహోవా గుడారము ఎలా నిర్మించబడాలో ఆయన చెప్పెకముందు (26:1-37) యెహోవా గుడారము యొక్క వస్తువుల తయారీకు సూచనలు ఇచ్చెను (25:10-40). నిర్మాణ సందర్భములో, గుడారము మొదట వచ్చును (36:8-38) మరియు రెండవదిగా దాని ఉపకరణములు (37:1-29).

ఎందుకు ఈ వ్యత్యాసము? స్పష్టముగా, సూచనలు ఒక వేదాంత దృష్టి కోణము నుండి అతి ప్రాముఖ్యమైన అంశము-దేవుని సన్నిధికి చిహ్నముగా నిబంధన మందసము మరియు కరుణా పీఠముతో ప్రారంభమగును.[1] అసలైన నిర్మాణము యొక్క వివరణలో, ఆచరణాత్మక లేక తార్కిక పరిగణనలు ప్రధానమైనవి: మందసము నిర్మించబడక ముందు, ఉదాహరణకు, అది ఉంచుటకు ఒక స్థలము అవసరము. అందువలన, దాని ఉపకరణముల తయారీ సందర్భము కంటె గుడారము యొక్క నిర్మాణము ముందుగా వచ్చెను.

John I. Durham గుడారము యొక్క నిర్మాణము (36:8-38) మరియు కట్టడము (40:1-33) సారాంశమును కట్టియుంచేలా కావాలని వాటి సందర్భమునకు ఒక ప్రత్యామ్నాయ దృక్పథమును ఇచ్చెను. ఇంకా, అర్పణకు ఇశ్రాయేలీయుల యొక్క స్పందన (35:4-36:7) మరియు ఆయన ఆజ్ఞల సంపూర్ణతకు యెహోవా యొక్క

స్పందన (40:34-38) బయటి గోడల వలె పనిచేయును.[2]

## నిబంధన మందసము (37:1-5)

**[1]మరియు బెసలేలు తుమ్మకఱ్ఱతో ఆ మందసమును చేసెను. దాని పొడుగు రెండు మూరలునర దాని వెడల్పు మూరెడునర దాని యెత్తు మూరెడునర. [2]లోపలను వెలుపలను దానికి మేలిమి బంగారు రేకు పొదిగించి దానికి చుట్టు బంగారు జవను చేసెను. [3]దానికి నాలుగు బంగారు ఉంగరములను పోతపోసి, ఒక ప్రక్కను రెండు ఉంగరములను ఎదుటి ప్రక్కను రెండు ఉంగరములుండునట్లు దాని నాలుగు కాళ్లకు వాటిని తగిలించెను. [4]మరియు అతడు తుమ్మకఱ్ఱతో మోతకఱ్ఱలను చేసి వాటికి బంగారు రేకులను పొదిగించి [5]మందసమును మోయుటకు దాని ప్రక్కలమీది ఉంగరములలో ఆ మోతకఱ్ఱలను చొనిపెను.**


**వచనములు 1-5.** గుడారము యొక్క నిర్మాణమును వివరించిన తరువాత (అధ్యా. 36), రచయిత దాని వస్తువుల తయారీని గూర్చి చెప్పును. గుడారము యొక్క ఉపకరణములలో మొట్టమొదటిది నిబంధన **మందసము**, ఆజ్ఞలు లిఖించబడిన రాతి పలకలను కలిగియున్న ఒక పెట్టె (25:16). మందసము తయారుచేయుటకు మరియు అది ఎలా నిర్మించబడెనో గల సమాచారమునకు గుర్తించదగినంత వ్యత్యాసము లేదు, కాని కేవలం ముందు పరిగణన మందసము ఏమి కలిగియున్నదో చెప్పును మరియు తర్వాత చెప్పబడలేదు. (25:10-16 పై వ్యాఖ్యలు చూడుము.)

## కరుణాపీఠము (37:6-9)

**[6]మరియు అతడు మేలిమి బంగారుతో కరుణాపీఠమును చేసెను. దాని పొడుగు రెండు మూరలనర దాని వెడల్పు మూరెడునర; [7]మరియు రెండు బంగారు కెరూబులను చేసెను, కరుణాపీఠముయొక్క రెండు కొనలను వాటిని నకిషి పనిగా చేసెను. [8]ఒక్కొక్క కొనను ఒక్కొక్క కెరూబును కరుణాపీఠముతో ఏకాండముగా దాని రెండు కొనలమీద కెరూబులను చేసెను. [9]ఆ కెరూబులు పైకివిప్పిన రెక్కలుగలవై కరుణాపీఠమును తమ రెక్కలతో కప్పెను. కెరూబుల ముఖములు ఒక దానికి ఒకటి ఎదురుగా ఉండెను; వాటి ముఖములు కరుణాపీఠము వైపుగా నుండెను.**

**వచనములు 6-9.** వాక్యము తరువాత **కరుణాపీఠము** తయారుచేయుట గూర్చి, ఏదైతే మందసమునకు మూతవలె పనిచేయునో దానిని గూర్చి మాటలాడును. ప్రతి కొనపై, **కరుణాపీఠము ఒక్కొక్కకొనకు**, ఒక **కెరూబు** ఉండెను. రెండు ఆకృతులు లోపలివైపునకు ఉండి, **వాటి రెక్కలు కరుణాపీఠమును** కప్పెను. **కరుణాపీఠము** మరియు **కెరూబును** రెండును **స్వచ్ఛమైన బంగారముతో** చేయబడెను. ప్రాథమికంగా, కరుణాపీఠమును తయారుచేయుట మరియు దాని నిర్మాణము యొక్క సందర్భ సూచనల మధ్య నున్న ఏకైక వ్యత్యాసము 25:22లో సూచనలు కరుణాపీఠము యొక్క

వేదాంత ప్రాముఖ్యతను గూర్చిన ఒక ప్రకటనను చేర్చబడెననే వాస్తవము - దాని నిర్మాణము యొక్క సమాచారములో కనుగొనబడని ఒక ప్రకటన. (25:17-22 పై వ్యాఖ్యలు చూడుము.)



**నిబంధన మందసము యొక్క ప్రతిరూపము (తిమ్నా పార్కు, ఇశ్రాయేలు)**

## సన్నిధి రొట్టెల బల్ల (37:10-16)

**10మరియు అతడు తుమ్మకఱ్ఱతో బల్లను చేసెను. దాని పొడుగు రెండు మూరలు**
**దాని వెడల్పు మూరెడు దాని యెత్తు మూరెడునర. 11అతడు దానికిమేలిమి బంగారు రేకు**
**పొదిగించి దానికి చుట్టు బంగారు జవను చేసెను; 12దానికి చుట్టు బెత్తెడు బద్దెచేసి దాని**
**బద్దెపైని చుట్టు బంగారు జవను చేసెను. 13దానికి నాలుగు బంగారు ఉంగరములను**
**పోతపోసి దాని నాలుగు కాళ్లకుండిన నాలుగు మూలలయందుఆఉంగరములను వేసెను.**
**14బల్లను మోయుటకు మోతకఱ్ఱలుండు ఆ ఉంగరములు దాని బద్దెకు సమీపముగా**
**నుండెను. 15బల్లను మోయుటకు తుమ్మకఱ్ఱతో మోతకఱ్ఱలను చేసి వాటికి బంగారు**
**రేకులు పొదిగించెను. 16మరియు నతడు బల్లమీదనుండు దాని ఉపకరణములను, అనగా**
**దాని గంగాళములను దాని ధూపకలశములను దాని గిన్నెలను తర్పణము చేయుటకు**
**దాని పాత్రలను మేలిమి బంగారుతో చేసెను.**

అతి పరిశుద్ధ స్థలము యొక్క ఉపకరణముల తయారీని వివరించిన తరువాత, రచయిత పరిశుద్ధ స్థలములో కనుగొనబడిన వస్తువుల నిర్మాణమునకు మళ్లెను. ప్రతి

పవిత్ర వస్తువు క్రమముగా వర్ణించబడెను: రొట్టెల బల్ల (37:10-16), బంగారు దీపవృక్షము (37:17-24), మరియు ధూప వేదిక (37:25-28).

గుడారము యొక్క తయారుచేయు సందర్భములు రెండు (సూచనలు మరియు నిర్మాణము) క్రమములో భిన్నముగా ఉన్న, వ్యక్తిగత వస్తువులు అదే క్రమములో కనిపించును. ఒక వ్యత్యాసము ఉండెను: ఈ వస్తువుల నిర్మాణము యొక్క సూచనలలో, రొట్టె బల్ల మరియు దీపవృక్షము (25:23-40) నుండి ధూపవేదిక (30:1-10) అనేక అధ్యాయములు వేరుపరచబడెను. దానికి విరోధముగా, ఈ మూడు వస్తువులన్నియు ఈ అధ్యాయములో సమూహముగా కూర్చబడెను.

**వచనములు 10-16.** పరిశుద్ధ స్థలము కొరకు నిర్మించబడిన మొదటి వస్తువు రొట్టెల**బల్ల.** మందసము వలె, ఈ బల్ల **తుమ్మకఱ్ఱతో** చేయబడి మరియు **మేలిమి బంగారముచేత పొదిగించబడెను** (37:10, 11). దానికి **ఉంగరములు** జతచేయబడియుండెను, అందువలన అది ఒక స్థలము నుండి మరియొక చోటుకు తీసికొని వెళ్లుటకు **మోతకఱ్ఱ**లుండెను (37:13-15). బల్లతో పాటుగా, పనివారు గుడారము సేవనిమిత్తము వాడుటకు **గిన్నెలను** చేసెను (37:16).

బల్ల యొక్క నిర్మాణము యొక్క వివరణ దాని నిర్మాణమునకు ఇవ్వబడిన సూచనలతో గుర్తించదగినంతగా భిన్నముగా ఉండదు. అయితే, కొన్ని ఇతర సందర్భములలో వలె, ప్రారంభ ప్రణాళిక బల్ల ఎలా వాడబడునో అని 25:30లో ఒక ప్రకటనను చేర్చును, అదే తర్వాత సందర్భములో వదిలివేయును. (25:23-30 పై వ్యాఖ్యలను చూడుము.)



**రొట్టె బల్ల యొక్క ప్రతిరూపము (తిమ్నా పార్కు, ఇశ్రాయేలు)**

## బంగారు దీపవృక్షము (37:17-24)

[17]అతడు మేలిమి బంగారుతో దీపవృక్షమును చేసెను. ఆ దీపవృక్షమును దాని ప్రకాండమును దాని కొమ్మను నకిషి పనిగా చేసెను. దాని కలశములు మొగ్గలు పువ్వులు ఏకాండమైనవి. [18]దీపవృక్షముయొక్క ఇరుప్రక్కలనుండి మూడేసికొమ్మలు అట్లు ఆని ప్రక్కలనుండి ఆరు కొమ్మలు బయలుదేరినవి. [19]ఒక కొమ్మలో మొగ్గలు పువ్వులుగల బాదము రూపమైన మూడు కలశములు; అట్లుదీపవృక్షమునుండి బయలుదేరిన ఆరు కొమ్మలకు ఉండెను. [20]మరియు దీప వృక్ష మందు దాని మొగ్గలు దాని పువ్వులుగల బాదమురూపమైన నాలుగు కలశములుండెను. [21]దీపవృక్షమునుండి బయలుదేరు ఆరు కొమ్మలలో రెండేసి కొమ్మల క్రింద ఏకాండమైన మొగ్గయునుండెను. [22]వాటి మొగ్గలు వాటి కొమ్మలు ఏకాండమైనవి; అదంతయు ఏకాండమైనదై మేలిమి బంగారుతో నకిషి పనిగా చేయబడెను. [23]మరియు అతడు దాని యేడు ప్రదీపములను దాని కత్తెరను దాని పట్టుకారును దాని కత్తెరచిప్పను మేలిమి బంగారుతో చేసెను. [24]దానిని దాని ఉపకరణములన్నిటిని నలుబది వీసెల మేలిమి బంగారుతో చేసెను.



**దీపవృక్షము యొక్క ప్రతిరూపము (తిమ్నా పార్కు, ఇశ్రాయేలు)**

**వచనములు 17-24.** పరిశుద్ధ స్థలము కొరకు బెసలేలు తరువాత చేసిన ఉపకరణము **దీపవృక్షము.** ఈ వస్తువు తరచుగా హెబ్రీ పదమైన מְנֹרָה (*m^e^norah*) చేత


సూచించబడును. పరిశుద్ధ స్థలములోని ఇతర వస్తువుల వలె కాకుండా, ఇది **మేలిమిబంగారముతో** చేయబడెను (37:17). దీపవృక్షము ఒక మధ్య **ఆరు కొమ్మలు** గల **ప్రకాండముగా** వ్యాపించి, ప్రతి **ప్రక్క మూడు** కలవు (37:17, 18). ప్రతి భాగము బంగారు **మొగ్గలు** మరియు **పువ్వుల** ఆభరణములతో అలంకరించబడెను (37:19-22) ప్రకాండము మరియు దాని ఆరుకొమ్మలు ఏడు ప్రదీపములులలో నకిషి పనిగా చేయబడెను.

దీపవృక్షమునకు కలుపుటకు అవసరమైన **ఏడు ప్రదీపములను, కత్తెరను** మరియు ఇతర **ఉపకరణములను** చేయుటకు ఇశ్రాయేలీయులు **మేలిమి బంగారము** వాడెను (37:23, 24). దీపవృక్షము యొక్క పని - "దానియెదుట వెలుగిచ్చునట్లు దాని దీపములను వెలిగించవలెను" (25:37) - దాని నిర్మించుటకు ఇవ్వబడిన ఆదేశములో వివరించబడెను, కాని దాని నిర్మాణము సందర్భములో కాదు. (25:31-40 పై వ్యాఖ్యలను చూడుము.)

## ధూప వేదిక (37:25-28)

**[25]మరియు అతడు తుమ్మకఱ్ఱతో ధూపవేదికను చేసెను. దాని పొడుగు మూరెడు దాని వెడల్పు మూరెడు, అది చచ్చౌకముగా నుండెను. దాని యెత్తు రెండు మూరలు దాని కొమ్ములు ఏకాండమైనవి. [26]దానికి, అనగా దాని కప్పుకును దాని నాలుగు ప్రక్కలకును దాని కొమ్ములకును మేలిమి బంగారు రేకులు పొదిగించి దానికి చుట్టు బంగారు జవను చేసెను. [27]దాని మోయు మోతకఱ్ఱలకు స్థలముగా దానికి రెండు ఉంగరములను బంగారుతో చేసి దాని రెండు ప్రక్కలయందు దాని రెండు మూలలయందు దాని జవకు దిగువను వాటిని వేసెను. [28]దాని మోతకఱ్ఱలను తుమ్మకఱ్ఱతో చేసి వాటికి బంగారు రేకులను తాపెను.**

**వచనములు 25-28.** సముఖపు రొట్టె బల్ల వలెనె, **ధూపవేదికను** కూడా **తుమ్మకఱ్ఱతో**నే చేసి దానిని **బంగారముతో** పొదిగారు. దానికి **కొమ్ములు** - అంటే నాలుగు మూలలలో బయటకు పొడుచుకొని వచ్చునట్లు - ఉన్నాయి మరియు కప్పుకు **మేలిమి బంగారు రేకులు** పొదిగింపబడి ఉన్నాయి. ప్రత్యక్షగుడారములోని మిగిలిన ఉపకరణముల వలెనే, బలిపీఠమును కూడా మోయుటకు **మోతకఱ్ఱలు** తగిలించుకొనునట్లు **దానికి ఉంగరములు** చేయబడినవి. దీనిని నిర్మించుటకు ఇవ్వబడిన సూచనలలోనే దీనిని ఉంచవలసిన స్థలము మరియు దాని ఉపయోగమును గూర్చి కూడా నిర్దేశములు ఇవ్వబడినవి (30:6-10), కానీ దాని నిర్మాణము యొక్క ఇతివృత్తమును చూస్తే అది అలా చేయబడినది అని మామూలుగానే చెప్పబడింది. (30:1-10పై గల వ్యాఖ్యలను చూడండి.)



ధూపవేదిక యొక్క నకలు (తిమ్నా పార్కు, ఇశ్రాయేలు)

## అభిషేక తైలము మరియు ధూపము (37:29)

**[29]అతడు పరిశుద్ధమైన అభిషేక తైలమును స్వచ్ఛమైన పరిమళధూపద్రవ్యమును పరిమళద్రవ్యముల మేళకునిచేత చేయించెను.**

**వచనము 29. అతడు** [బెసలేలు] **పరిశుద్ధమైన అభిషేక తైలమును** మరియు **పరిమళ ధూపద్రవ్యమును** చేసెను అని చెప్తూ ఈ అధ్యాయము ముగుస్తుంది. ధూప వేదిక నిర్మాణమును గూర్చిన నివేదికను పేర్కొనిన తరువాత ఈ వాక్యమును పెట్టడం అనేది సహేతుకముగానే ఉంది, ఎందుకంటే "పరిమళ ధూపద్రవ్యము" అనేది ధూపవేదికపై దహించబడుటకు చేయబడినది గనుక. ఈ పరిమళధూపద్రవ్యమును చేసే విధానము మరియు దాని ఉపయోగమును గూర్చిన సూచనలు 30:34-38లో చూడగలము. "అభిషేక తైలము"ను యాజకులను మరియు ప్రత్యక్ష గుడారమును ప్రతిష్ఠించునప్పుడు ఉపయోగించాలి. దీని ఉత్పత్తిని గూర్చిన మరియు దాని వినియోగమును గూర్చిన వివరణాత్మక సూచనలు 30:22-33లో చదవగలము.

## అన్వయము

### దేవుని పరిశుద్ధస్థలములో ఆశీర్వాదములు (అధ్యా. 37)

ప్రత్యక్షగుడారపు ఉపకరణముల నిర్మాణమును గూర్చి నిర్గమకాండము 37వ

అధ్యాయములో వివరించబడింది. మోషే యొక్క ధర్మశాస్త్రము అనునది "రాబోవుచున్న మేలుల ఛాయగలది" గనుక (హెబ్రీ. 10:1), క్రైస్తవులు ఏ నిబంధన పరిధిలో జీవిస్తున్నారో ఆ నిబంధనకు ఈ ఉపకరణములు ఎలా అనువర్తించగలవో అధ్యయనం చేయడం అనేది చాలా న్యాయబద్ధం, నేడు సంఘమే దేవునికి పరిశుద్ధ స్థలముగా ఉంది. అది క్రీస్తు రక్తముతో సంపాదించబడినది (అపొ. 20:28) మరియు దేవుని యిల్లుగా చెప్పబడినది (1 తిమోతి 3:15). ఇది మందిరమునకు లేదా ప్రత్యక్ష గుడారమునకు పోల్చబడినది (1 కొరింథీ. 3:16; ఎఫెసీ. 2:19-22). ఆ నాటి కాలములో ప్రత్యక్షగుడారములో ఉండిన ఉపకరణములను నేటి మన సంఘములలో మనము కనుగొనగలమా?

*దేవుని కరుణకు మనకు ప్రవేశము కలదు.* నిర్గమకాండము 37:1-9లో నిబంధన మందసము యొక్క నిర్మాణమును గూర్చి చదువుతాము మరియు కొనసాగింపులో అక్కడ కరుణా పీఠము మరియు కెరూబులను గూర్చి కూడా వివరించబడినది. ఇవి అతి పరిశుద్ధ స్థలములో ఉండే ఉపకరణములు, ఇక్కడే దేవుడు నివసించేవాడు. ఈ మందసము అనునది నిబంధన పలకలను దాచి ఉంచుటకు ఉపయోగపడేది. మందసమునకు పైన కరుణాపీఠము మీదనున్న రెండు కెరూబుల మధ్యలో సంవత్సరమునకు ఒకసారి ప్రధాన యాజకుడు ప్రజల యొక్క పాప ప్రాయశ్చిత్తార్థము కొరకు రక్తమును ప్రోక్షించేవాడు. ఇక్కడే దేవుడు ప్రజలతో కూడా కలిసేవాడు.

అతి పరిశుద్ధ స్థలము అనేది పరలోకము లాంటిది, ఇక్కడే దేవుడు నివసించేవాడు. అది ఒక ఘనాకార వస్తువు (క్యూబు) వలె ఉంటుంది, మరియు ప్రకటన గ్రంథము 21వ అధ్యాయములో పరలోకము ఒక క్యూబుగా చెప్పబడింది. పరిశుద్ధ స్థలము ద్వారా తప్పితే ప్రధాన యాజకుడు అతిపరిశుద్ధ స్థలమునకు ఎలా ప్రవేశింపలేడో అదే విధముగా, సంఘము ద్వారా, అనగా రక్షించబడిన ప్రజలతో కూడిన క్రీస్తు శరీరము ద్వారా మినహా, ఈ నాడు ప్రజలు పరలోకములోనికి ప్రవేశింపలేరు (ఎఫెసీ. 5:23). అతిపరిశుద్ధ స్థలములో ఉన్న ఉపకరణములు, సంఘములో ఉన్నవారికి దేవుని కరుణాపీఠము నొద్దకు ప్రవేశము కలదు అనే విషయాన్ని జ్ఞాపకము చేస్తున్నాయి. క్రైస్తవులముగా, మనము క్రీస్తు ప్రాయశ్చిత్త రక్తము ద్వారా పరిశుద్ధపరచబడి, దేవునికి ఒడంబడిక చేత కట్టుబడి ఉన్నాము.

*క్రైస్తవులముగా మనకు ఒక బల్ల, ఒక దీపము, మరియు ప్రార్థన కూడా ఉన్నాయి.* పరిశుద్ధ స్థలములో మూడు ఉపకరణములు ఉండేవి: ఒక బల్ల, దీపవృక్షము, మరియు ధూపవేదిక.

నిర్గమకాండము 37:10-16లో సముఖపు రొట్టె బల్ల యొక్క నిర్మాణమును గూర్చి చదువుతాము. ఈ బల్లపై ఎప్పుడు కూడా పండ్రెండు రొట్టెలు ఉండేవి, వీటిని "సన్నిధి రొట్టెలు" అంటాము (నిర్గమ. 25:30). ఈ పండ్రెండ్రు రొట్టెలు బహుశ ఇశ్రాయేలు పండ్రెండ్రు గోత్రములను సూచించేవిగా ఉన్నాయి, మరియు అవి ఆ బల్లపై ఉండడం అనేది వారు కేవలము దేవునికి మాత్రమే చెందినవారు అనే విషయాన్ని సూచిస్తుంది. సంఘములో కూడా, క్రైస్తవులకు బల్ల ఉంది, అదే ప్రభువు యొక్క బల్ల (1 కొరింథీ. 10:21). సముఖపు రొట్టెబల్ల నెరవేర్చిన ఉద్దేశమునే నేటికాలపు ప్రభువు బల్ల

సేరవర్చకపోయినప్పటికీ, మనము అందరమూ ఒక్కరమే అనియు మనమందరూ కలిసి క్రీస్తుకే చెందినవారమనియు అనే విషయాన్ని ఇది మనకు జ్ఞాపకము చేస్తుంది.

తరువాత, నిర్గమకాండము 37:17-24లో దీపవృక్షము చేయబడిన విధానము చదువుతాము. ఈ బంగారపు దీపవృక్షమునకు ఆరు కొమ్మలు ఉండేవి, మరియు మధ్యలో ఏకాండముగా ఉండి అది ఏడు దీపములను పట్టుకొనేట్టు ఉండేవి. ఈ ఏడు దీపములు నిరంతరము వెలుగుతూనే ఉండాలి; అవి ఆ ప్రత్యక్షగుడారములో ఉండే వెలుగుకు వనరులు. సాదృశ్యకముగా, కేవలము దేవుడు మాత్రమే వెలుగును ఇవ్వగలడు - అంటే ఇశ్రాయేలు మనుగడలో ఉండుటకు అవసరమగు పైనుండి వెలుగును - దేవుడు మాత్రమే ఇవ్వగలడు అనే విషయాన్ని జ్ఞాపకము చేయుటకు ఈ దీపవృక్షము ఉపయోగపడినది. సంఘములో, ఇదే విధముగా, క్రైస్తవులకు వెలుగు ఉంది - దేవుని నుండి వచ్చిన వెలుగు, పై నుండి వచ్చిన వెలుగు. క్రీస్తు "లోకమునకు వెలుగు"గా చెప్పబడ్డాడు (యోహాను 8:12). దేవుని వాక్యము సంఘమునకు వెలుగునిస్తుంది (కీర్తనలు 199:105 చూడండి). ఆయన నడిపింపు లేకుండా, మనము ఆయన సంఘముగా మరెన్నడు ఉండలేము.

మూడవదిగా, నిర్గమకాండము 37:25-28లో ధూపవేదిక యొక్క నిర్మాణమును గూర్చి చదువుతాము. ఈ బలిపీఠముపైన, ఉదయము మరియు సాయంత్రము ధూపము వేయబడుతూనే ఉండాలి. ఫలితముగా, ప్రత్యక్ష గుడారము నిరంతము కూడా పరిమళ సువాసనతో నిండుకొని ఉండేది. ఖచ్చితముగా, పరిమళ ధూప సువాసన అతి పరిశుద్ధ స్థలములో కూడా ఉండేది, ఇది దేవునికి ఇంపైన సువాసనను ఇచ్చేది. క్రైస్తవ యుగములో, ఈ ధూపము బహుశా ప్రార్థనను సూచిస్తుంది. ప్రకటన గ్రంథము 8:3, 4లో, ధూపమును "పరిశుద్ధుల ప్రార్థనలతో" పోల్చబడినది. మన ప్రార్థనలు దేవుని సింహాసనము దగ్గరకు వెళుతుంది. సేవాభరితమైన మన జీవితములు కూడా దేవుని ముందు ఇంపైన సువాసనగా ఉండగలదు (2 కొరింథీ. 2:14, 15; ఫిలిప్పీ. 4:18 చూడండి).

*ముగింపు.* పరిశుద్ధ స్థలములో వలెనే సంఘములో కూడా మనకు బల్ల మరియు దీపము ఉంది. దేవుని యొక్క ప్రసన్నతలోనికి వెళ్లే సువాసనగల ధూపమును అర్పించడానికి మనకు గొప్ప భాగ్యము ఇవ్వబడినది. సంఘము ద్వారా మనకు దేవుని వద్దకును, ఆయన కరుణా పీఠమునకును, మరియు క్రొత్త నిబంధనలో ఉండే ప్రయోజనాలకు అర్హతను పొందుతున్నాము. ఈ ఆశీర్వాదములన్నియు *కేవలము* సంఘములో ఉన్న వారికి మాత్రమే ఇవ్వబడినవి.

## ప్రత్యక్ష గుడారములో ఉండే పరిశుద్ధమైన వస్తువులు (అధ్యా. 37)

పది ఆజ్ఞలలో ఒక్కోదానిపై ఎలాగు మనము ఒక్కో ప్రసంగము చేయగలమో, అదే విధముగా ప్రత్యక్ష గుడారములో ఉండే ఉపకరణములన్నిటిలో ఒక్కొక్క దానిపై ఒక్కొక్క ప్రసంగము చేయవచ్చు. ఉదాహరణకు, ఒకరు "కరుణా పీఠము" పై ప్రసంగించి నేటి కాలములో ప్రజలు ఎలా కరుణ పొందగలరో వివరించవచ్చు. "సముఖపు రొట్టె బల్ల"ను గూర్చి చేయబడే ప్రసంగములో నేటి "ప్రభువు బల్ల"ను "జీవాహారము"గా చెప్పవచ్చు.

"ధూప వేదిక"పై చెప్పే పాఠములో, ప్రతి ఉదయము మరియు సాయంత్రము ఏ విధముగా బలిపీఠముపై ధూపము వేయబడుతూ ఉండేదో అదే విధముగా క్రైస్తవులైన వారు నిత్యమూ ప్రార్థిస్తూ ఉండాలి అనే విషయాన్ని చెప్పవచ్చు. "దీప వృక్షము"ను గూర్చి చెప్పేటప్పుడు, క్రీస్తును "లోకమునకు వెలుగు"గా ఒకరు మాట్లాడ వచ్చు లేదా దేవుని వాక్యము ద్వారా సంఘమునకు అందించబడుతున్న వెలుగును గూర్చి కూడా మాట్లాడవచ్చు.

### బంగారు పాత్రలు (37:16)

ప్రత్యక్ష గుడారములో ఉంచబడే పాత్రలన్నియు కూడా బంగారముతోనే చేయబడేవి. ప్రత్యక్ష గుడారము సంఘమువలె ఉన్నట్లయితే, అప్పుడు వ్యక్తిగత క్రైస్తవులు అందరు ఒక్కొక్కరు ఆ బంగారు పాత్రలను పోలినవారిగా లేదా ప్రత్యక్ష గుడారము నిర్మించుటలో ఉపయోగించిన వస్తువులను పోలినవారిగా ఉన్నారు. దేవుని ప్రజలు అంతర్గతముగానే "బంగారము" వంటి వారు; మనము చాలా విలువగల వారము. అయినప్పటికీ, మనలోని విలువ గుర్తింపబడుతుందో లేదో అనేది మన మీదనే ఆధారపడి ఉంటుంది. అగ్ని వంటి శోధనలను సహితము సహించగల బంగారు పాత్రల వలె మనమందరమూ జీవించునట్లును (1 కొరింథీ. 3:13; 1 పేతురు 1:7) మరియు ఆయనను సన్మానించుటకు మనము చేయబడునట్లును (2 తిమోతి 2:20, 21) మనలను మనము చూచుకొనవలెను.

### దీపవృక్షము మరియు స్థానిక సంఘము (37:17-24)

ప్రకటన 1:20లో ఆసియాలోని ఏడు సంఘములు దీపవృక్షములతో పోల్చబడినవి. ప్రత్యక్ష గుడారములోని దీపవృక్షము ఏ విధముగా ఆ గుడారమంతటికి వెలుగునిచ్చేదో, అలాగే స్థానిక సంఘములు తమ తమ సమాజములలో ఉన్న వారికి దైవికమైన వెలుగునిచ్చేవిగ ఉండాలి. ఏ దీపవృక్షమైనను తన పనిని నెరవేర్చలేకపోతే, దాని స్థానము నుండి తొలగింపబడే ప్రమాదములో ఉన్నాయి (ప్రకటన 2:5).

---

సూచనలు

[1]Wilbur Fields, *Exploring Exodus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1976), 767. ఉపకరణములు అన్నియు చాలా ప్రాముఖ్యమైనవి అని చెప్పడమంటే ఆ గుడారము ముఖ్యమైనది కాదు అని చెప్పడము కాదు. [2]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 480.